# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక





వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం... సిరీస్ కైవసం

7 లో..


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 287 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 07 డిసెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 287 07-12-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




## రాష్ట్ర పరిపాలనపై సిఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్ విస్తృత చర్చలు..

విజయవాడ డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడలోని లోక్ భవన్ ఈరోజు రాష్ట్ర పరిపాలనలో మరో ముఖ్యమైన సమావేశానికి వేదికైంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యవహారాలపై విస్తృతంగా

- తరువాయి 2లో..



## ఇండిగో సంక్షోభం..

- టికెట్ ధరలకు కళ్లెం వేసిన ఎయిరిండియా
- ఇండిగో సంక్షోభంతో ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు
- టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ ఎయిరిండియా నిర్ణయం
- ధరల నియంత్రణకు రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- రీఫండ్లు, బ్యాగేజీపై ఇండిగోకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు
- అన్ని విమానయాన సంస్థలకు వర్తించనున్న ధరల నియంత్రణ

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యాచరణ సంక్షోభం కారణంగా దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలు అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులపై భారం పడకుండా చూసేందుకు ఎయిరిండియా, కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగాయి. విమాన టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఇండిగో సమస్యల వల్ల డిమాండ్-సప్లై మధ్య ఏర్పడిన అంతరాన్ని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు విపరీతంగా పెరగడంతో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. డిసెంబర్ 4 నుంచే దేశీయ నాన్-స్టాప్ విమానాల్లో ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై గరిష్ఠ పరిమితిని విధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సాధారణంగా రెవిన్యూ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు డిమాండ్‌కు అనుగుణంగా ధరలను పెంచుతాయని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అలా జరగకుండా నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నామని ఎయిర్ ఇండియా ప్రతినిధి వివరించారు. అయితే, థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లలో కనిపించే వన్-స్టాప్ లేదా టూ-




స్టాప్ విమానాలు, అలాగే ఎకానమీతో పాటు ప్రీమియం ఎకానమీ లేదా బిజినెస్ క్లాస్ కలిపి బుక్ చేసే ప్రయాణాలపై పరిమితులు విధించడం సాంకేతికంగా సాధ్యం కాదని ఎయిరిండియా సంస్థ స్పష్టం చేసింది. అయినప్పటికీ, అలాంటి ప్లాట్‌ఫామ్‌లతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేందుకు

- తరువాయి 2లో..

## మనం వృద్ధి దిశగా.. పయనిస్తున్నాం..

**ప్రతి రంగంలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారన్న ప్రధానమంత్రి**

**భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర పెరిగిందన్న నరేంద్ర మోదీ**

**భారతదేశం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని వెల్లడి**



ప్రపంచం ఆర్థిక మందగమనం గురించి మాట్లాడుతున్న ప్రస్తుత తరుణంలో మన దేశం వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మహిళలు ప్రతి రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, భారతదేశ అభివృద్ధిలో నారీశక్తి పాత్ర గణనీయంగా పెరిగిందని, దీని ఫలితాలు ఇప్పటికే

- తరువాయి 2లో..

## పరకామణి చోరీ.. చిన్న దొంగతనమా?..

**సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?: సీఎం చంద్రబాబు ఫైర్**

**పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు**

తిరుమల, డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని


- తరువాయి 2లో..



### మంత్రి మాటతో హెూమియో మందుల టెండర్ ధర

## 17శాతం తగ్గింపు

- ఈ ఏడాది కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా
- రెండు సార్లు టెండర్లు పిలిచినా ఒక్క కేరళ సంస్థే బిడ్ దాఖలు
- ధర విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- గతంలో కర్నాటక ధరల కంటే 13 శాతం అధిక ధరతో కొనుగోలు




అమరావతి డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 14 కోట్ల మేరకు హెూమియో మందులు కొనడానికి ఆయుష్ విభాగం ప్రతిపాదించింది. రెండు సార్లు టెండర్లు పిలిచినా కేరళ ప్రభుత్వ సంస్థ ఒక్కటే స్పందించిందని, మందుల అవసరాల దృష్ట్యా కొనుగోలుకు అనుమతించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్‌ను ఆయుష్ విభాగం కోరింది. అనుమతిని మంజూరు చేస్తూ....ఒకటే బిడ్ వచ్చినందున కోట్ చేసిన ధర సరసమైనదా లేదా అని పరిశీలించి బిడ్‌ను ఆమోదించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఉత్తర్వుల మేరకు

- తరువాయి 2లో..

## సమష్టి కృషితో అదరగొట్టారు..

**టీమిండియా విక్టరీపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

- దక్షిణాఫ్రికాపై టీమిండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం
- 2-1 తేడాతో సిరీస్ కైవసం చేసుకున్న భారత్
- జట్టుకు అభినందనలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు
- విశాఖలో కీలక మ్యాచ్ జరగడంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం




దక్షిణాఫ్రికాతో జరిగిన క్రికెట్ సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విశాఖపట్నం వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో

- తరువాయి 2లో..

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి



- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

విజయవాడ డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా

- తరువాయి 2లో..

## దమ్ముంటే అసెంబ్లీకి రా జగన్... తేల్చుకుందాం..

**మంత్రి అచ్చెన్నాయుడు సవాల్**

అమరావతి డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని సవాల్ విసిరారు. బయట ఉండి నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది అసెంబ్లీలో



- తరువాయి 2లో..

## అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం..

**ఎయిర్‌లైన్స్‌కు మంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరిక**

ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో... కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను




- తరువాయి 2లో..

## వైకుంఠ ద్వార దర్శనాలు.. సామాన్య భక్తులకే ప్రాధాన్యత

**పదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు : టిటిడి ఇఒ సింఘాల్**

తిరుమల, డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైఖానస ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. డిసెంబర్ అధికసమయం 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా 1.76లక్షల సర్వ దర్శనం టోకెన్లు జారీ చేశామన్నారు. ఈ టోకెన్లు కలిగి ఉన్న వారిని మాత్రమే ఆ మూడు రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తా మన్నారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా వైకుంఠమ్ 2 నుండి సర్వదర్శనంలో అనుమతిస్తామన్నారు.

**నేడు వైకుంఠద్వార దర్శన టికెట్లు విడుదల**

**సామాన్యులకు 164 గంటలు కేటాయింపు**

వివిఐపిలు, విఐపీలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. జనవరి



2వతేదీ నుండి 8వరకు ఆన్లైన్లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్లైన్లో విడుదల చేశామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. టిటిడి అదనపు ఇఒ

- తరువాయి 2లో..

## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అనంతపురం, డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,

- తరువాయి 2లో..



తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
డిసెంబర్ 07
ఆదివారం 2025



# సంపాదకీయం

# 'ఇండిగో' పరీక్ష!

దేశీయ విమానసర్వీసుల్లో నెలకొన్న అంతరాయం దేశవ్యాప్తంగా విమాన ప్రయాణీకులకు తీరని ఇక్కట్లు తెచ్చిపెట్టాయి. చౌకధరల విమానయాన సంస్థగా పేరున్న ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ నడుపుతున్న ఇండిగో విమానసర్వీసులకు తీవ్రస్థాయిలో అంతరాయం కలిగింది. అంతేకాకుండా నాలుగురోజులుగా వందలాది విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణీకులు ఎయిర్పోర్టుల్లోనే పడిగాపులు పడి వేచి ఉంటున్నా సమస్యకు పరిష్కారం లభించడంలేదు. ఎనిక్లాస్ ధరలతో విమానయానం చేయవచ్చని తలపోసిన ఎన్డీయే సర్కారు దేశంలోకి అనేక సంస్థలను ప్రోత్సహించింది. మరికొన్ని అయితే దేశీయ సంస్థలతో జతకట్టి మరీవచ్చాయి. మొత్తం చెక్ ఇన్ అయిన తర్వాత విమాన సర్వీసులు రద్దుచేస్తు న్నట్లు ప్రకటించడం అసహనం పెంచింది. సిబ్బంది కొరత, పైలట్లకు శిక్షణపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డిజిసిఏ విధించిన ఆంక్షలు వంటివి ఇండిగో సర్వీసులకు అడ్డంకులు తెచ్చిపెట్టాయని కంపెనీ వాదిస్తోంది. గడచిన నెలలోనే ఈసంస్థకు చెందిన మొత్తం 1232 విమాన సర్వీసులు రద్దయ్యాయి. వివిధ విమానాశ్రయా ల్లోని పార్కింగ్ ప్రాంతాలను కూడా ఇండిగో విమానాలు ఆక్రమించుకోవడంతో ఇతర ఎయిర్లైన్స్ సైతం విపరీత జాప్యం కలిగింది. పైలట్లకు విశ్రాంతి, విధుల్లో నిబంధనల నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకూ మినహా యింపు ఇవ్వాలంటూ ప్రభుత్వం కోరింది. ఈలోపు సిబ్బంది కొరత, శిక్షణ పొందిన పైలట్లు రావడంలో జాప్యం వంటివి ఇండిగోకు తీరని నష్టాలు తెచ్చిపెట్టింది. ప్రణాళికా లోపాలవల్ల తగినంతమంది సిబ్బందిని రాబట్టుకోలేకపోయింది. దీనికితోడు ఇటీవల తరచూ జరుగు తున్న సాంకేతిక లోపాలు, విమాన ప్రమాదాలు, అత్యవ సర ల్యాండింగ్ సంఘటనలతో డిజిసిఏ విమానయాన సంస్థలకు ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీచేసింది. ఒక్క దేశీయ సర్వీసుల్లోనే ఇలా జాప్యం, లేదారద్దు చేయడం వంటివి సంభవించడం వ్యూహాత్మకంగానే జరిగాయని ప్రయాణీకులు ఆక్రోశిస్తున్నారు. అంతర్జాతీయ సర్వీసుల్లో ఆదాయం ఎక్కువగా ఉంటున్నందున ఆ సర్వీసులను మినహాయించి కేవలం దేశీయ సర్వీసులపైనే విధించడం కంపెనీ వ్యూహాత్మక చర్యలేనన్న ప్రయాణీకుల ఆరోపణ లకు ఇండిగో జవాబుదారీ కాలేకపోయింది. రానురాను ఇండిగో సర్వీసుల సమస్య ప్రస్తుత శీతాకాల సమావేశాలను కూడా కుదిపేసేస్థాయికి చేరింది. హోంమంత్రి, పౌరవిమానయాన మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షిం చినా పరిస్థితిలో మార్పులు రాలేదు. గడచిన నాలుగు రోజుల్లోనే 550కిపైగా విమానసర్వీసులు అప్రకటితంగా రద్దుచేయడంపై ప్రజాప్రతినిధులు సైతం జవాబుదారీ కావాల్సి వస్తోంది. పౌరవిమానయాన చరిత్రలో ఇంతభారీ ఎత్తున విమానసర్వీసులు రద్దుకావడం ఇదే ప్రథమం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్డీఎల్) నుంచి ఉపశమనం కావాలని మొదటినుంచి ఇండిగో పట్టుబడుతోంది. పైలట్ల కు విశ్రాంతి సమయం 36నుంచి 48 గంటలకు పెంచిం ది. ఇప్పుడు ఈ వీక్లీ రెస్టు సెలవుగా పరిగణిస్తున్నట్లు డిజిసిఏ ప్రకటించింది. అయితే ఎఫ్టిడిఎల్ ప్రకారం వీక్లీ రెస్టుసెలవుగా పరిగణించడానికిలేదు. వీక్లీ రెస్ట్ పీరియడ్, సెలవులు వేరువేరుగా చూస్తారు. పైలట్ల అలసట సమస్య పరిష్కారానికే డిజిసిఏ ఈ కఠిన నిబంధనలు తెచ్చింది. అలాగే పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్టు పనిచేయకూడదన్న నిబంధనను ప్రస్తుతం పక్కన పెట్టింది. ప్రతి పక్షం రోజులకు ఒక పర్యాయం నిబంధ నలు సమీక్షించే డిజిసిఏ కొంతమేర దిగివచ్చినా పరిస్థితు ల్లో మార్పురాలేదు. దేశీయ సర్వీసుల్లో గిట్టుబాటు కావ డం లేదన్న సాకుతో సర్వీసులు, నిబంధనల పేరిట వంద లాది సర్వీసులు రద్దుచేసారని ప్రయాణీకులు చెపుతున్నారు. ఇండిగో ప్రభావం ఇప్పుడు దేశంలోని మెట్రోనగరాలు సర్వీసులపై పడింది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్కత్తా, అహ్మదాబాద్, లక్నో, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రయాణీకులకు తీవ్ర అసహనం రేకెత్తిస్తోందనే చెప్పాలి. రౌండ్ట్రిప్ టికెట్ ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపో యాయి. రూ.20 వేలనుంచి ఏకంగా రౌండ్స్ ఏకంగా రూ. 92 వేలవరకూ ఉంది. ఇండిగో వెబ్సైటును పరిశీలిస్తే సుమారు 2200 సర్వీసులవరకూ నడుపుతోంది. దిగ్గజ సంస్థ ఎయిరిండియా కంటే రెండురెట్లు ఎక్కువే. ఈ కంపెనీకి సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొత్తరోస్టరి నియ మాలు వంటి వాటితో సతమతమవుతోంది. ఇండిగో పరి స్థితి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో విపక్షాలకు పెద్ద అస్త్రం లభించినట్లయింది. ప్రభుత్వరంగ గుత్తాధిపత్యమే కారణమంటూ విపక్షనేతలు అస్త్రాలుసంధిస్తున్నారు. విమా నయాన సంస్థల్లో కేవలం ఒక్క ఇండిగోకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చింది. నిన్నమొన్నటివరకూ విండోస్ బ్రేక్ డౌన్ కారణంగా ప్రధాన ఎయిర్పోర్టుల్లో సర్వీసులు స్తంభించిపోయాయి. ఈ సమస్య నుంచి గట్టెకుతున్న తర ుణంలో కేవలం ఒక్క ఇండిగోలోనే వందలాది సర్వీసులు నిలిచిపోవడం దేశంలోని 50శాతానికిపైగా ప్రయాణీకులకు అపారనష్టం కలిగించిందనడంలో సందేహం లేదు. ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలే ఇందుకు కారణమా? విమానసంస్థల మధ్య నెలకొన్న పోటీ, గుత్తాధిపత్యమే కారణమా? లేక ఏదైనా కుట్రకోణం ఉందా? లేక సిబ్బంది కొరత ఆ సంస్థను పట్టిపీడిస్తోందా అన్న అంశాలపై ఇప్పటికీ స్పష్టతరాలేదు. ఆలస్య మైనా ప్రభుత్వం స్పందించి ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశం చడం కొంత ఊరటనిచ్చే అంశం. అలాగే పూర్తిస్థాయిలో కంట్రోల్ రూమ్ను కూడా ప్రారంభించి తక్షణ పరిష్కా రానికి పూనుకోవడందా్వరా విమర్శల నుంచి తప్పించుకో గలిగిందని భావించవచ్చు.

# ఇండిగో సంక్షోభం

**రంగంలోకి దిగిన కేంద్రం**
**విమాన టికెట్ ధరలపై పరిమితి**
**అత్యవసర చర్యలు చేపట్టిన**
**పౌర విమానయాన మంత్రిత్వశాఖ**

**దేశవ్యాప్తంగా విమాన రవాణా వ్యవస్థలో ఏర్పడిన తీవ్ర ఆటంకాల నేపథ్యంలో ప్రయాణికులపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఇండిగో భారీ ఎత్తున విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ ఫేర్‌లు ఒక్కసారిగా పెరగడంపై వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న పౌర విమానయాన మంత్రిత్వశాఖ, శనివారం అత్యవసర చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రకటనను విడుదల చేసింది.**

**ఢిల్లీ,** కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అధికారులతో సమీక్ష జరిపిన అనంతరం ప్రకటన వెలువడింది. అసాధారణంగా పెరిగిన టికెట్ ధరలను అదుపులో పెట్టేందుకు అన్ని విమానయాన సంస్థలపై తాత్కాలిక ఫేర్ క్యాప్‌లు విధిస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితిని దుర్వినియోగం చేస్తూ కొన్ని ఎయిర్‌లైన్స్ అధిక ధరలు వసూలు చేస్తున్నాయని వచ్చిన అనేక ఫిర్యాదులపై మంత్రిత్వశాఖ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ నేపథ్యంలో మార్కెట్‌లో నియంత్రణను తీసుకువచ్చే లక్ష్యంతో ప్రయాణికుల కోసం న్యాయమైన, తగిన టికెట్ ధరలు ఉండేలా కొత్త ఫేర్ పరిమితులు అమల్లోకి తీసుకువచ్చింది. అన్ని ఎయిర్‌లైన్స్ ఇప్పుడు ఈ ఫేర్ కాప్‌లను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, ఎవరైనా విమానయాన సంస్థ ఈ నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రిత్వశాఖ హెచ్చరించింది. పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరే వరకు ఈ క్యాప్‌లు కొనసాగనున్నాయని వెల్లడించింది.

**ఇండిగో కార్యకలాపాల్లో భారీ అంతరాయం**

కొత్త ఫ్లైట్ డ్యూట్ టైమ్ లిమిడ్ నిబంధనల అమలుతో ఏర్పడిన సిబ్బంది కొరత కారణంగా ఇండిగో వరుసగా వేలాది ప్రయాణికులను ఇబ్బంది పెట్టేలా ఫ్లైట్‌లు రద్దు చేస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే 1,000కు పైగా ఫ్లైట్‌లు రద్దు కాగా, శనివారం ఒక్కరోజే 400కి పైగా సేవలు నిలిచిపోయాయి. ఆ పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్రం జోక్యం చేసుకొని, పైలట్లకు సంబంధించిన వారాంత విశ్రాంతి నిబంధనను DGCA తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎయిర్‌లైన్‌లకు పౌర విమానయాన శాఖ కఠిన ఆదేశాలు జారీ చేసింది.



ప్రత్యేకించి ఇండిగోకు ఆదేశించింది. రద్దైన అన్ని విమానాల రీఫండ్ ప్రక్రియను ఆదివారం సాయంత్రం 8 గంటలలోగా పూర్తి చేయాలని తెలిపింది. రీఫండ్ ఆలస్యం గానీ, నిబంధనలు పాటించకపోవడంగానీ తక్షణ చర్యలు తప్పవని హెచ్చరించింది. రీషెడ్యూల్‌పై ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని చెప్పింది. రద్దు లేదా ఆలస్యం కారణంగా ప్రయాణికుల నుంచి వేరైన బ్యాగులను 48 గంటల్లోపే వారి దగ్గరకు చేరవేయాలని సూచించింది. అంతేకాకుండా, ఇండిగో ప్రత్యేక సపోర్ట్ సెల్‌లు ఏర్పాటు చేసి ప్రయాణికులతో ముందుగానే సంప్రదించి, రీఫండ్/ప్రత్యామ్నాయ ప్రయాణాన్ని ఇబ్బందిలేకుండా అందించాలనే ఆదేశం ఇచ్చింది.

**ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

విమానాలు రద్దవడం, భారీ ఆలస్యాల కారణంగా ఎయిర్‌పోర్టుల్లో ఇరుక్కుపోయిన ప్రయాణికుల కోసం మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఎయిర్‌పోర్టులో ఉన్న వారికి హోటల్ వసతి ఏర్పాటు చేయాలని చెప్పింది. వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు ఉండాలని తెలిపింది. డిలే అయిన ఫ్లైట్‌ల ప్రయాణికులందరికీ అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. విమానాల స్థితిని ఇంటి నుంచే తెలుసుకునేందుకు ఇండిగో ఏర్పాటు చేసిన సమాచార వ్యవస్థ వినియోగానికి అవకాశం ఇవ్వాలని తెలిపింది.

**నిరంతర పర్యవేక్షణ 24x7 కంట్రోల్ రూమ్**

పరిస్థితిపై కేంద్రం పూర్తిగా అప్రమత్తంగా ఉందని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. అన్ని ఎయిర్‌లైన్స్, ట్రావెల్ ప్లాట్‌ఫార్మ్‌లతో రియల్‌టైమ్ డేటా ఆధారంగా సమన్వయం చేస్తూ, పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరేవరకూ అవసరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపింది.

## ఏపీలోని పట్టణాలకు రూ.281 కోట్ల నిధులు..

**ప్రభుత్వం జీవో జారీ**
**ఏపీలోని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు**
**రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల**
**మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల వినియోగం**

అమరావతి డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

## సీఎం అవుతాడని నేను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం: ఉండవల్లి

- పవన్ సీఎం అవుతారని బలంగా నమ్మానన్న ఉండవల్లి
- కోనసీమకు తెలంగాణ దిష్టి అనే వ్యాఖ్యలు దురదృష్టకరం అని వెల్లడి
- డిప్యూటీ సీఎం హోదాలో అలాంటి మాటలు తగదంటూ హితవు
- చంద్రబాబు తన వ్యాపారాలను ఏపీకి ఎందుకు తేలేదని ప్రశ్న
- వైసీపీని ఓడించడమే కూటమి ఏకైక లక్ష్యమని వ్యాఖ్య



రాజమహేంద్రవరం డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని తాను బలంగా విశ్వసించానని, కానీ ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశకు గురిచేశాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. "కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలింది" అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు. శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఉండవల్లి.. పవన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత అనుచితం. పవన్ ఇలా మాట్లాడటం బాధాకరం. నేను సీఎం అవుతాడని నమ్మిన వ్యక్తి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వినాల్సి రావడం నిజంగా దురదృష్టకరం" అని ఉండవల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా ఉండవల్లి విమర్శలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్న చంద్రబాబు... తన సొంత వ్యాపారాలను, నివాసాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు మార్చడం లేదని నిలదీశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కేవలం వైసీపీని ఓడించాలనే ఏకైక లక్ష్యంతోనే ఏర్పడిందని, అందుకే విజయం సాధించిందని ఉండవల్లి విశ్లేషించారు. ఈ పొత్తు ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని ఆయన వ్యాఖ్యానించారు.

## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల..

**రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న విక్రమ్**
**ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం**
**ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు వాడకంపై తనిఖీలకు అధికారం**

అమరావతి డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

## అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మొగల్తూరు, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):** భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మరియు అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. డా. అంబేద్కర్ రాజ్యాంగ సేవలను, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, దేశ పురోగతికి ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, అదేవిధంగా నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, కూడా భారీ సంఖ్యలో హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.

## శ్రీనివాసుని విశేష పూజలు జరిపించుకున్న ప్రభుత్వ అధికారులు



**జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరు కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఉదయం వేకువ జామున నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థప్రసాద గోష్టి అనంతరం భక్తులకి విశేష సంఖ్యలో దర్శనమిచ్చారు. ఈరోజు భక్తులు జిల్లా నలుమూలల నుండి విశేష సంఖ్యలో గిరి ప్రదక్షణ చేసి కంకణదారంతో కొండపైకి కాలినడకన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అష్టోత్తర పూజలు జరిపించారు. ఆలయానికి వచ్చిన భక్తులకి ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అండ్ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. అన్నదాతలుగా జంగారెడ్డిగూడెం చెందిన పాపోలు బావన ఋషి, ముప్పున రమేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్ మోగళ్ళపు వెంకటేశ్వర్లు ఐఏఎస్, విజయవాడ డిప్యూటీ కలెక్టర్ జీవివి సత్యనారాయణ, ఆడుసుమిల్లి మారుతీ ప్రసాద్ (టుబాకో మార్కెటింగ్ మేనేజర్ గుంటూరు), శ్రీ శ్రీనివాసుని విశేష పూజలు జరిపించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి, చైర్మన్, ధర్మకర్తలు ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలు జరిపించారు. వీరికి శ్రీ స్వామి వారి శేష వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలు శ్రీ స్వామివారి వేద పండితులు ఆశీస్సులతో సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ, కొప్పుల నాగ సురేంద్ర, కన్నా కృష్ణ, ముప్పిడి భాను విష్ణు, వడగళ్ళ కుమారి, మేదిగిని ప్రియాంక, దండు వెంకట భవాని పాల్గొన్నారు. ఈ ఒక్కరోజు ఆలయం ఆదాయం పూజ టికెట్లు ద్వారా ప్రసాదాలు ద్వారా విరాళాల ద్వారా 1 లక్ష 50 వేల రూపాయిలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాసు తెలిపారు

## లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిల్లి, డిసెంబర్6 (తెలుగు రాష్ట్రం విలేకరి):** జీలుగుమిల్లి మండలం పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులకు సీఎం సహాయనిధి చెక్కులని పంపిణీ చేసినట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం అర్హులైన 8 మందికి రూ 11,76,125 అందజేసినట్లు తెలియజేస్తూ, సీఎంఆర్ఎఫ్ నిధులు పేద ప్రజలకు ఆపద కాలంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అప్లై చేసిన 15 రోజులలోగా అర్హులకు డబ్బులు జమవుతున్నట్లుగా తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎంతో వేగంగా జరుగుతుందని, మరియు ప్రతి మంగళవారం ప్రజా సమస్యలపై క్యాంపు కార్యాలయంలో జరిగే జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు..

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక వాకర్స్ అసోసియేషన్ మైదానంలో శనివారం నారాయణ ప్రీమియర్ లీగ్ 3.0 (ఎన్.పి.ఎల్) క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిధి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ లీగ్ ను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు ఒత్తిడిని దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చునని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యతమిస్తున్నాయని, విద్యార్థులు బాల్యం నుంచే క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఏ క్రీడలపై ఆసక్తి చూపుతారో ఆ క్రీడల్లో మెరుకుల్లా రాణించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న భారత క్రీడాకారుల స్ఫూర్తితో విద్యార్థులు నిత్యం ఉదయం, సాయంత్రం క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓడినవారు నిరుత్సాహం పడకుండా మళ్ళీ ప్రయత్నిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని వివరించారు. ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా బొలిశెట్టి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న నారాయణ విద్యాసంస్థలకు చెందిన 11 బ్రాంచ్ ల క్రీడాకారులు హాజరయ్యారు. వారికి సబ్ జూనియర్, జూనియర్, సినియర్ లెవల్స్ విభాగాల్లో పరుగు, డార్జి బాల్, చదరంగం, 400 మీటర్ల పరుగు, కోకో, కబడ్డీ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థినిలు నిర్వహించిన కోలాటం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, బిజెపి నాయకులు నరిసే సోమేశ్వర రావు, జనసేన నాయకులు చాపల రమేష్ ,కూటమి నాయకులు, నారాయణ విద్యాసంస్థల డీజీఎం రామిరెడ్డి, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్, ఆర్ఐలు, పీఈటీలు, కోఆర్డినేటర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించాలి

### -శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు




**రాజమహేంద్రవరం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతో పాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాథ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువులోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. జీవకారుణ్య సంఘంలో ఉన్నవారికి ఏమి అవసరమో వాటినే దాతలు అందచేసేలా చూడాలని ఆయన సూచించారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ కోటి సంతకాల సేకరణకు కిరాయి మనుషులను తెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తుచేశారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై. శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి సూరిబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రఘురాం నాయుడు



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పెంటపాడు-3 ఎంపీటీసీ సభ్యుడు, వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సూరిబాబు కాలుకి గాయమై ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం (ఆక్వా ) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు శనివారం ఆయనను పరామర్శించి, సూరిబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దేవుని దయతో త్వరగా కోలుకోవాలని పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటి మాదిరిగానే చురుగ్గా పాల్గొనేలా ఆ భగవంతుని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని సూరిబాబుకి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రావిపాడు గ్రామ మాజీ సర్పంచ్ వింజమూరి శ్రీనివాస్, నాయకులు కుమారస్వామి, లింగమూర్తి , కునుకు పుల్లయ్య, లింగరాజు, అంజిరెడ్డి, బండారు రాంబాబు, రెడ్డి పోలయ్య, మహేష్, రెడ్డి శ్రీను, పోతంశెట్టి లక్ష్మి, ఆర్ సి డి ఎస్ శ్రీనివాస్ రెడ్డి, కర్రి సురేష్ రెడ్డి, ఉండ్రాజవరపు రాజు, కొప్పు వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను, మార్లపూడి సుబ్బారావు, దారపురెడ్డి శ్రీనివాస్, మాకరాజు సతీష్, రెడ్డి రమేష్ రెడ్డి, మాకిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వంశి, చింటూ, సిద్దు, దుర్గయ్య, బాబి, వెంకటేష్, కొండుబోయిన కృపావరం తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్



**రంపచోడవరం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఏజెన్సీలోని ప్రతి వ్యక్తి ఆధార్ నమోదు చేసుకునే విధంగా ఎక్కడికి అక్కడ ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం కాంప్లెక్స్ లో మారుమూల గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఆధార్ నమోదు చేసుకునే విధంగా ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రాజెక్టు అధికారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ.ఐటీ సొల్యూషన్ ద్వారా ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి మొత్తం 72 ఆధార్ కిట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలకు ఆధార్ అప్డేట్ %ు% బయోమెట్రిక్స్ అదేవిధంగా న్యూ ఆధార్ కార్డులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆధార్ కార్డులలో జిల్లాల మార్పిడి %ు% పేర్లలో తప్పులు పడిన వాటిని మార్చడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా మొబైల్ నెంబరు లింకు మార్చడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎవరికైనా ఆధార్ కేంద్రాలు వివరాలు కావలసిన ఎడల సెల్ నెంబర్ 9573029869 నెంబర్కు సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ప్రజలు ఐటీడీఏ కార్యాలయంలోని ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా కొత్త ఆధార్ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి విధివిధానాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ డిఎన్వి రమణ, పీఎంయు అధికారి మోహన్, ఆధార్ కేంద్రాల పరివేక్షకులు ప్రదీప్ కుమార్, సునీల్ కుమార్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు



**జగ్గయ్యపేట, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేకరి ):** పట్టణంలోని సత్యనారాయణపురంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహనీయునికి గౌరవపూర్వక నివాళులు అర్పించారు. దళితుల సాధికారత, పేదలు%-%బడుగు%-%బలహీన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాంతం నిరంతరం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలకు అంకితభావంతో సేవచేసిన దార్శనికుడు అని పేర్కొన్నారు. నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన బౌద్ధిక నాయకుడైన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు,కర్ల జోజి, కాటగాని నరసింహారావు, నాయకులు మారేపల్లి శౌరి, జామ ఆనందరావు, తాటి రామారావు, మల్లెల కొండయ్య, దేవరకొండ ఆనంద్, అన్నెపాక దుర్గ, కొత్తపల్లి ఏడుకొండలు, అన్నెపాక నాగయ్య, వల్లపుదాసు తిరుపతిరావు, కానూరి కిషోర్, కర్రీ చిన్న, కూకుట్ల రామలింగేశ్వర రావు, బొల్లేపల్లి భోజరాజు, బద్య నాయక్, కోటగిరి సుధాకర్, కోట ప్రభోజి, వంగూరి కోటేశ్వరరావు, కారుపాటి ఏసుబాబు,కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోళ్ళ నాగరాజు, రాయపాటి విజయకుమార్, కనపర్తి బాలకృష్ణ, కోట పాపారావు, సాదినేని స్వామి, ఎలగల కొండ, పల్లెబోయిన నాగరాజు, రెడ్డిబోయిన నాగరాజు, షేక్ మజీద్, మల్లెల సురేష్, షేక్ అక్బర్, గాలం శ్రీను, ఎంద్రాతి వెంకటేశ్వర్లు, కేలి నాగేశ్వరరావు, పునుగుపాటి పుల్లారావు, ప్రకాష్, గంజనబోయిన శ్రీను, దేవుళ్ళపల్లి రామస్వామి, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, సయ్యద్ ఉమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి నేతల నివాళి



**మొగల్తూరు, డిసెంబర్ 6(తెలుగురాష్ట్రం విలేఖరి):** నరసాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్, మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, డిసిఎంఎస్ చైర్మెన్ చాగంటి మురళీ కృష్ణ (చిన్న), ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ కాగిత వెంకటేశ్వరరావు, పట్నాల జగన్మోహన్, మావూరి ఆనంద్ కుమార్, నక్కా ఆనంద్ బాబు, జెట్ల నాగేశ్వరరావు, బుంగా రమేష్, దాసరి సురేష్, బొబ్బర సాగర్, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**ఎటపాక, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):** లక్ష్మీపురం పంచాయతీ లింగాలపల్లి గ్రామానికి చెందిన కొట్టే నారాయణ(జార్జి) అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. పేద కుటుంబానికి చెందిన అతన్ని ఆదుకోవాలని టీడీపీ పంచాయతీ కమిటీని అభ్యర్థించాడు. కణితి మధు ఉండేటి రమేష్ స్థానిక ఎమ్మెల్యే గౌరవ మిరియాల శిరీష ద్రుష్టి కి తీసుకుని వెళ్లగా ఆమె స్పందించి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. అందులో భాగంగా వారి కుటుంబానికి 39,700 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే నారాయణ కుటుంబం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష తో పాటు లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు నాయకులు కణితి మధు, ఉండిటి రమేష్. ఉండేటీ వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు కొట్టే వెంకయ్య, పెద్దలు తలారి కర్ణబాబు,కొట్టే నాగయ్య, తుమ్మల వెంకన్న, పేరుమలపల్లి నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన అవకాశాలు కల్పించాలి

### -దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కలింగ లక్ష్మణ్ రావు



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** భారత రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన అవకాశాలు కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెంటపాడు మండలం వల్లూరుపల్లిలోని అరుంధతి పేటలో భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఎస్సీ సెల్ పెంటపాడు మండల అధ్యక్షులు మెరుపో సంతోషరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా పాలకులు కుల నిర్మూలన, ఆర్థిక అసమనతలను రూపుమాపాలన్నారు. రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని, యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. భారతదేశం గర్వించదగ్గ మహనీయుల్లో అంబేద్కర్ ముందువరుసలో ఉంటారని ప్రశంసించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి విద్యార్థి పునికపుచ్చుకుని అంకితభావంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగితే విజయ శిఖరాలను సులువుగా అధిరోహించవచ్చన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించడం లో ముఖ్యపాత్ర పోషించటంతో పాటు ఆయన దేశానికి చేసిన సేవలు గర్వించదగినవని కొనియాడారు. భారత ప్రజలు, అట్టడుగు వర్గాల వారు ఏ విధంగా ముందుకెళ్లాలో రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. నేటి పాలకులు రోజురోజుకు రాజ్యాంగ హక్కులను, విధులను అమలు చేయటంలో నిర్లక్ష్యం ధోరణి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా, ఆర్థిక అసమానతలు తొలగిపోయే వరకు ప్రజలను చైతన్యవంతులను చేస్తామని, అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నిజమైన వారసులమని వివరించారు. మరో ముఖ్య అతిథి పెంటపాడు మండలం డిప్యూటీ ఎంపీడీవో వై వి వై యు ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని, అప్పుడే గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తాయని వివరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లూరుపల్లికి చెందిన విశ్రాంత విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి బాదంపూడి రవికుమార్ 50 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అడ్డగర్ల గంగరాజు, కే ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మెరుపో జాన్ రాజు, బాదంపూడి సురేష్ బాబు, సిర్ర శ్రీను, ఆబోతు చంద్రశేఖర్, కలపాల వీర్రాజు, బాదంపూడి సోమరాజు, మల్లిపూడి వాణి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల ప్రతి ఒక్కరికి నిజం చేయాలన్నదే ప్రాపర్టీ బజారు లక్ష్యం




**కాకినాడ, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమకు సొంత గూడు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఉన్న మార్కెట్లో సొంత ఇల్లు సమకూర్చుకోవాలంటే సామాన్య, మధ్య తరగతి వారికి చాలా భారమైంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాపర్టీ బజార్ పేరుతో ఈనెల 7వ తేదీన కాకినాడ ఏపీఎస్పీ ఎదురుగా స్థిరాస్తి కొనాలనుకున్న వారు, సొంత ఇల్లు సమకూర్చుకోవాలనుకునే వారు ఉంటే ప్రాపర్టీ బజారు వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వచ్చి కొనాలన్న, అమ్మాలన్న తమను సంప్రదిస్తే వారికి అందుబాటు ధరల్లో మంచి మంచి ప్రాంతాల్లో సొంత ఇల్లు వారు అనుకున్న బడ్జెట్లో ఏర్పాటు చేస్తామని ప్రాపర్టీ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శివ సత్య సాయి ప్రసాద్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రకాష్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం
డిసెంబర్ 07
ఆదివారం 2025





## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

రాజమహేంద్రవరం, డిసెంబర్ 6(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):
భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు.
భారతదేశంలో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. తనకు ఎదురైన కుల వివక్షత అసమానతలు ప్రజలకు రాకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా రచించారని అన్నారు. భారత రాజ్యాంగ రచన భారాన్ని ఆయన బుజస్కంధాలపై వేసుకొని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రాజ్యాంగ రచన సాగించారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత ప్రజలకు దిశా నిర్దేశాన్ని చేసి అశువులు బాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను 140 కోట్ల మంది ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు తీసుకుని వెళ్లి భారతదేశమునే ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలపవలసినటువంటి అవసరం ఉందని పేర్కొన్నారు.
మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఆయన ముందుచూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. సిపిఎం నాయకులు టి. అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందని అన్నారు. బిజెపి నిరంకుశ విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, మొఖమాటి సత్యనారాయణ, అర్ధాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు , కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి , కప్పల వెలుగు కుమారి, కోసూరు చండీప్రియ, ముప్పిడి రాజు, ఇసుకపట్ల రాజేష్, మహమ్మద్ అప్సరి, దాసి వెంకట్రావు, అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బద్దే జార్జ్ ఆంటోనీ, కోరుకొండ మురళి, పాడి రామారావు, సమ్మతం గన్నయ్య, పులిదిండి ఆనంద్ కుమార్, మర్రి బాబ్జి, పిక్కి నాగేంద్ర, తగరం సురేష్, మరుకుర్తి నరేష్ కుమార్, యనమల రంగబాబు, మీనాక్షి రెడ్డి, నర్సిపల్లి హారిక, కౌలూరి వెంకట్రావు, కప్పల సతీష్ ప్రసాద్, ఏలేటి రాజారావు, ప్రసన్నకుమార్, దొరబాబు, దీయన ఠాగూర్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### -బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశి

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి ప్రజలకు ఓటు హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకుని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశవభట్ల విజయ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వర్తనపల్లి కాశి హాజరయ్యారు.ఈ సందర్బంగా వర్తనపల్లి కాశీ,కేశవభట్ల విజయ్ మాట్లాడుతూ అంటరానితనం పైన,కుల వివక్షత పైన అలుపెరగని పోరాటం చేసి దేశానికి దశ దిశ చూపించిన స్ఫూర్తి ప్రదాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ దేశంలో వందకి 85 శాతం పైగా ఉన్న బహుజనులు ఈరోజు ఆత్మగౌరవంతో విద్య ఉద్యోగం రాజకీయ రంగాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారంటే అది అంబేద్కర్ రాజ్యాంగ రచన వల్లే మాత్రమే మేలు జరిగిందన్నారు.ఈ దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బహుజనులు అంబేద్కర్ సూచించినటువంటి రాజ్యాధికారం సంపాదించడమే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబి, తుమరాడ చిన్న, సందక రమణ, లక్ష్మణ్, పండు తదితర బీసీ నాయకులు పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.

## రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

### -జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. పెంటపాడు మండలంలోని కె.పెంటపాడు నుంచి వెస్ట్ విప్పరు వరకు రూ 50 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి తారు రోడ్డు నిర్మాణ పనులను ఆయన శనివారం ఆకస్మికంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రోడ్డు మందాన్ని పరిశీలించి, మంజూరైన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లోనాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. రోడ్డు పనులు సక్రమంగా జరిగితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడానికి దోహదపడతాయన్నారు. పనుల్లో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ డి.రవి బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు







అమలాపురం డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం పట్టణంలోని నల్లవంతెన వద్ద అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, Dcms చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, RDS ప్రసాద్, కంకిపాటి గోపి, నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ, అశెట్టి ఆదిబాబు, లింగోలు పండు, పిండి రాజా, నాగ మానస, నల్లా అజయ్, భాస్కర్ల రామకృష్ణ, అబ్బాయి వెంకన్న, వలవల శివరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## వేమవరంలో పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు





అమలాపురం రూరల్ డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
అమలాపురం రూరల్ మండలం వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీ ఏ సీ ఎస్ భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, RDS ప్రసాద్, కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, సుధా చిన్న, నాగమానస, లింగోలు పండు, గోపి తదితరులు పాల్గొన్నారు







## వెంకట్రామన్నగూడెం పిహెచ్ సి సందర్శించిన అసిస్టెంట్ జిల్లా మలేరియా అధికారి



తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):
తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసిస్టెంట్ జిల్లా మలేరియా అధికారి వై.నాగబాబు శనివారం సందర్శించారు. ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష సమక్షంలో ఫీల్డ్ సిబ్బందికి ఫ్రైడే డ్రై డే కార్యక్రమము ఎలా చేయాలి, కీటక జనిత వ్యాదుల పట్ల ప్రజల్లో చైతన్యం ఎలా తీసుకురావాలి, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చిన తరువాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై ఫీల్డ్ స్టాఫ్ కు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు చికెన్ గున్య, డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ప్రతి శుక్రవారం జరిగే ఫ్రై డే డ్రైడే కార్యక్రమమును పూర్తి నిబద్ధతో చేయాలని..సీజనల్ వ్యాదులు వ్యాధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాగబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూపాదేవి, సిహెచ్ఓ సూర్యకాంతం, ఎంపీహెచ్ఈఓ కిశోర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





## వారాహి కలెక్షన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
అమలాపురం పట్టణం ముస్లిం వీధిలో నూతనంగా వారాహి కలెక్షన్స్ షాపును ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీ కల్వకొలను తాతాజీ గారు పాల్గొన్నారు

## పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు





అల్లవరం డిసెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, వేగిరాజు వెంకటరాజు, కంకిపాటి గోపి, పిల్లా ప్రసాద్ నడింపల్లి సుబ్బరాజు వ్యవసాయ అధికారులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

### అంతర్ల జాతీయ రహదారిపై

# ఘోరం రోడ్డు ప్రమాదం

### బైక్‌పై వెళ్తున్న ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు.

**వేగంగా దూసుకొచ్చిన కారు బలమైన ఢీకొట్టడంతో రహదారి రక్తసిక్తం.**
**కేజీహెచ్‌లో చికిత్ససోమలింగం పరిస్థితి ఆందోళనకరం.**

చింతపల్లి, డిసెంబర్ 06 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)


: అంతర్ల%-%చింతపల్లి 516ఈ జాతీయ రహదారి ప్రమాదాల పరంపర ఆగడం లేదు. శనివారం మధ్యాహ్నం జరిగిన మరో ప్రమాదంలో లంబసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సాగిన సోమలింగం తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటేందుకు చేతసిగ్నల్ ఇస్తూ వాహనాన్ని మలుపుతిప్పుతున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు అతని బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో సోమలింగం రోడ్డుమధ్యకు బలంగా పడి తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత ఆయన అక్కడికక్కడే స్పృహ కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అసరాడ నుంచి చింతపల్లి వస్తున్న జీకేవీ వీధి మాజీ వైకాపా మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణరావు ప్రమాదాన్ని గమనించి వెంటనే తన కారులోనే గాయపడిన సోమలింగాన్ని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న సోమలింగానికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో 516ఈ జాతీయ రహదారిపై ప్రమాదాలు వరుసగా చోటుచేసుకోవడం స్థానికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. ముఖ్యంగా మలుపులు ఎక్కువగా ఉండటం, రహదారి ఇరువైపులా హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ, వాహనాల అధిక వేగం, రాత్రివేళ వెలుతురు సరిగా లేకపోవడం ప్రమాదాలకు కారణమై ఉండొచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్య గ్రామాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను విచారిస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు బయటపడాల్సి ఉంది.

## కొత్తపేటలో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా

**“ప్రజాస్వామ్యానికి శాశ్వత దీపస్తంభం అంబేద్కర్” ౧ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**







**కొత్తపేట, డిసెంబర్ 6( తెలుగు రాష్ట్రం)**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలో నిర్వహించిన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కొత్తపేట బస్టాండ్ సెంటర్, పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ౧ “భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దీపస్తంభం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్” అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ప్రధాన శక్తిగా నిలిచిందన్నారు. కుల, మత, భాష వివిధతలతో కూడిన దేశాన్ని ఒకే దారిలో నడిపిన దూరదృష్టి అంబేద్కర్‌కే సాధ్యమైందని స్మరించారు. 2047 నాటికి భారత్‌ను అగ్రదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో స్థానానికి చేరుకోవడం దేశ గౌరవాన్ని పెంచిందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను నంబర్‌వన్ రాష్ట్రంగా మార్చే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ పాలన సాగితే గ్రామాలు, రాష్ట్రం, దేశం మొత్తం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని పాటించని ప్రభుత్వాలు నియంతృత్వానికి దారితీస్తాయని, అలాంటి వారిని గద్దె దించేందుకు రాజ్యాంగమే ప్రజలకు ప్రధాన ఆయుధమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు, సమానత్వం, న్యాయవ్యవస్థ బలోపేతానికి అంబేద్కర్ ఆలోచనలు శాశ్వత మార్గదర్శకాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కొత్తపేట మండలంలో ఘనంగా**

## అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**మండల పరిషత్ కార్యాలయం వద్ద బాబాసాహెబ్ విగ్రహానికి అధికారుల నివాళులు**

**కొత్తపేట, డిసెంబర్ 6( తెలుగు రాష్ట్రం)**



భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వం%-%సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట మండలంలో నివాళులర్పణ కార్యక్రమం శ్రద్ధాభిమానాలతో జరిగింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తూ అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ సుభాకర్ బాబు, ఏఓ హరికృష్ణా రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. బాబాసాహెబ్ సేవలు, త్యాగాలు, ఆయన అందించిన రాజ్యాంగం గురించి అధికారులు స్మరించుకున్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేయడంతో పాటు, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణకు మార్గదర్శకంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలు సమాన అవకాశాలు పొందే విధంగా అంబేద్కర్ ఆలోచించిన సంకల్పం నేటికీ స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. కుల, మత, భాష -వివిధతలతో కూడిన భారత దేశాన్ని ఒకే తాటిపై నడిపే శక్తిగా అంబేద్కర్ సిద్ధాంతాలు నిలిచాయని అధికారులు అభిప్రాయపడ్డారు. బాబాసాహెబ్ బోధించిన రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు గౌరవించి ఆచరిస్తేనే సమాజ అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది పూల దండలు సమర్పించి, మౌనప్రార్థన నిర్వహించి అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించారు.

**అంబేద్కర్ ఆశయాలను**

## నిజం చేసుకోవాలని పిలుపు

**ఎంపీడీఓ ఏ. రాజు**



**ఆలమూరు, డిసెంబర్ 6( తెలుగు రాష్ట్రం )**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నివాళులర్పణ కార్యక్రమం సాగింది. ఎంపీడీఓ ఏ. రాజు, ప్రముఖులు, అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ. రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల రక్షణకు జీవితాన్ని అర్పించిన అంబేద్కర్ సేవలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. సమాన హక్కులు, న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు అంబేద్కర్ పునాది వేశారని అన్నారు. అంబేద్కర్‌ను ఏ ఒక్క వర్గానికి పరిమితం చేయకూడదని, ఆయన చూపిన మార్గం సమాజ సమానత్వానికి దిశానిర్దేశమని గుర్తించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించి, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓఎన్జీసీ ఉదారత.. గిరిజన ఆరోగ్యానికి ఆక్సిజన్ శ్వాస!

**చింతపల్లి ఏరియా ఆసుపత్రికి 60 పరికరాల భారీ విరాళం.**
**ఓఎన్జిసి రాజమండ్రి డీసీఎంఓ ఇన్చార్జి వైద్యాధికారి రామ్మోహన్.**

**చింతపల్లి, డిసెంబర్ 06 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**






అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ప్రాంతాల వైద్య సేవలకు కొత్త ఊపిరి అందిస్తూ ఓఎన్‌జీసీ రాజమండ్రి మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. అత్యవసర వైద్య సేవల్లో తరచూ ఎదురయ్యే ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు శనివారం 20 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, 40 ఆక్సిజన్ సిలిండర్లు మొత్తం 60 ఆక్సిజన్ పరికరాలు చింతపల్లి ఏరియా ఆసుపత్రికి అందజేసింది. పరికరాలను ఓఎన్‌జీసీ రాజమండ్రి డీసీఎంఓ (ఇన్‌చార్జ్ మెడికల్) డాక్టర్ వై. రామ్మోహన్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిణి డాక్టర్ ఎం. నీలవేణికు అందజేశారు. ఆసుపత్రి అత్యవసర సేవల్లో ఈ పరికరాలు వెంటనే వినియోగంలోకి రానున్నాయని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడం వల్ల అత్యవసర చికిత్సలో ఆలస్యం అవుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని పాడేరు, తాజంగి, కేజీహెచ్‌తో పాటు పలు గిరిజన ఆసుపత్రులకు 200 ఆక్సిజన్ సిలిండర్లు, 200 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు పంపిణీ చేస్తున్నాం. గిరిజనుల ఆరోగ్య రక్షణలో భాగస్వాములు కావడం ఓఎన్‌జీసీకి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని వైద్య సదుపాయాల కోసం సహకరించడానికి సంస్థ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి మాట్లాడుతూ చింతపల్లి ఏరియా ఆసుపత్రికి రోజూ అనేక గ్రామాల నుంచి గిరిజనులు చేరుకుంటున్నారు. ఆక్సిజన్ పరికరాల అందుబాటు అత్యవసర చికిత్స నాణ్యతను పెంచడమే కాకుండా ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. సమాజ సేవకు అంకితమైన సంస్థగా ఓఎన్‌జీసీ ముందుకురావడం అభినందనీయం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కేజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అనస్థీషియా డాక్టర్ కె. రమేష్, హెచ్‌ఆర్ అధికారి, ఓఎన్‌జీసీ రాజమండ్రి యశ్వంత్ అంబటి, వైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ లావణ్య, ఈఎన్టీ నిపుణురాలు డాక్టర్ చందన, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ అనూష, వైద్యాధికారిణి ఆర్. భారతి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థులకు మెగాపేరెంట్**

## టీచర్ మీటింగ్ దోహదం

**రావులపాలెం డిసెంబర్ 6( తెలుగు రాష్ట్రం )**




ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేటీయం కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో దోహదం చేస్తున్నాయని ఎస్ఎంసీ ఛైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. శుక్రవారం మండలంలోని పొడగట్లపల్లి ఓరియెంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ అధ్యక్షతన, ప్రత్యేక అధికారి%-%హౌసింగ్ ఏఈ ఎస్. జేజిబాబు పర్యవేక్షణలో, ఎస్ఎంసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాలాది సహదేవుడు మాట్లాడుతూ పిల్లల చదువు, ప్రవర్తన, అభిరుచులపై తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయులు కలిసి చర్చించేందుకు మెగా పేటీయం మంచి వేదికగా నిలుస్తుందన్నారు. పిల్లల మొదటి గురువులు తల్లిదండ్రులేనని, వారి సహకారం విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ ఆధారంగా వారి ప్రతిభను గుర్తించి మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు క్రమంతప్పకుండా పాఠశాలకు హాజరవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పిల్లల భవిష్యత్‌ను సమష్టిగా తీర్చిదిద్దినపుడే గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సత్రం ఛైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, ఎంపీటీసీ సఖినాల నాగజ్యోతి గణపతి, కోఆప్టెడ్ సభ్యులు వీటి సూర్యకుమారి, రాంబాబు, వైస్ ఛైర్మన్ సిహెచ్ బాబ్జీ, మాజీ సర్పంచ్‌లు కుడుపూడి వెంకటేశ్వర్లు, మారే బుద్ధుడు, కూటమి నాయకులు దొంగ సుబ్బారావు, బండారు శ్రీనివాస్, పోలవరపు శ్రీనివాస్, వీటి రాజు, చిలకమర్తి శివకృష్ణ, కోళ్ళ రాంబాబు, అంబటి సర్వేశ్వరరావు, కార్యదర్శి టి. శుభాకర్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

## కాఫీ పండ్ల గ్రేడింగ్‌పై కఠిన నిబంధనలు

**రైతు ఆదాయ వృద్ధికే ఐటీడీఏ దృష్టి!**

**చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌ను పరిశీలించిన పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ.**





**చింతపల్లి, డిసెంబర్ 6 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**





అరకుతోపాటు పాడేరు%-%చింతపల్లి ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని పండ్ల రకాన్ని బట్టి ఖచ్చితమైన గ్రేడింగ్ విధానం పాటించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీపూజ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌లో పండ్ల వర్గీకరణ, పార్చ్‌మెంట్ నాణ్యత, డ్రైయింగ్ బెడ్స్ నిర్వహణపై విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరకు కాఫీకి దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక గుర్తింపును మరింత బలోపేతం చేయాలంటే రైతులు పండ్ల గ్రేడింగ్‌లో ఖచ్చితత్వం పాటించడం అత్యవసరం. తేమ శాతం, పండ్ల పరిమాణం, నాణ్యత ఆధారంగా పార్చ్‌మెంట్ ఉత్పత్తి జరగాలి. నిర్లక్ష్యంతో నాణ్యత తగ్గిపోతే మార్కెట్లో ధర పడిపోతుంది. అందుకే ప్రతి దశలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఆమె పేర్కొన్నారు. అదనంగా, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, శిక్షణా కార్యక్రమాలు, మెషినరీ సహాయాన్ని మరింతగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా కాఫీ ప్రాసెసింగ్ యూనిట్లలో ఆధునిక పరికరాల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈసారి కాఫీ పంట నాణ్యత గణనీయంగా మెరుగైందని, సరైన గ్రేడింగ్ అమలుతో ఎగుమతి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యుఈ పరిశీలన కార్యక్రమంలో రిటైర్డ్ కాఫీ ఏడి జి. అప్పలనాయుడు, మాక్స్ ప్రెసిడెంట్, కోశాధికారి, బోర్డు సభ్యులు, కాఫీ విభాగ సిబ్బంది, ఎఫ్‌సిఎస్ పెద్దబయలు, లైసెన్స్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు చంద్రబాబు ఘన నివాళి

**అమరావతి, డిసెంబర్ 06 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతలు అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యాలయంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశమయ్యారు.

## రింతాడలో రెడ్‌క్రాస్ మెగా రక్తదాన శిబిరం.

**మన్యపుత్ర యువజన సంఘం సేవా జ్యోతి ప్రకాశం..**

**32 యూనిట్ల రక్త సేకరణ.**







**చింతపల్లి/జీకే వీధి, డిసెంబర్ 6 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం రింతాడ ప్రభుత్వ ఉన్నత బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం శనివారం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవను కర్తవ్యంగా తీసుకుని ముందంజలో నిలుస్తున్న యువజన సంఘం ఐదోసారి రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషం. యువజన సంఘ నాయకులు మడపల సోమేశ్‌కుమార్, రాజేష్ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు చేపట్టగా, స్థానిక యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. సేకరించిన రక్తాన్ని సోమేశ్, రాజేష్ రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. సేవా కార్యక్రమంలో యువత పాల్గొనడం పట్ల రెడ్‌క్రాస్ బృందం అభినందనలు తెలిపింది. కార్యక్రమానికి హాజరైన రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ గంగరాజు, సభ్యుడు ప్రసాద్ నాయుడు విద్యార్థులతో మాట్లాడుతూ బాల్యవివాహాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యను విడిచిపెట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అవసరమైన వర్గాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ఏఎస్ దినేష్‌కుమార్ మార్గదర్శకాల మేరకు జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2025లో ఇప్పటివరకు 1000 యూనిట్ల రక్తాన్ని సేకరించి గిరిజన రోగులకు అందజేశామని వివరించారు. రెడ్‌క్రాస్ సేవలు బలోపేతానికి ప్రజలందరి సహకారం అత్యవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, లైఫ్ మెంబర్స్ లోహితస్, మణి, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సేవలో ఎల్లప్పుడూ ముందుండే మన్యపుత్ర యువజన సంఘం కృషిని స్థానికులు అభినందిస్తూ%ౌ% ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
డిసెంబర్ 07
ఆదివారం 2025


# వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం... సిరీస్ కైవసం

**మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్**

**2-1 తేడాతో వన్డే సిరీస్ కైవసం**

**అజేయ సెంచరీతో చెలరేగిన యశస్వి జైస్వాల్**

**చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటిన కుల్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ**



దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ–వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. 271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. జైస్వాల్ స్కోరులో 12 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 39.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.



అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, దక్షిణాఫ్రికాను 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ చేసింది. సఫారీ జట్టులో ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ బవుమా (48) ఫర్వాలేదనిపించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించారు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# సిరీస్ మధ్యలో షాక్..

## సౌతాఫ్రికా నుంచి ముగ్గురు డేంజరస్ ప్లేయర్లు ఔట్

**భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో మూడో, చివరి మ్యాచ్ విశాఖపట్నంలో జరగనుంది. ఈ కీలకమైన మ్యాచ్‌కు ముందు సౌతాఫ్రికా క్రికెట్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయాల కారణంగా ఇద్దరు కీలక ఆటగాళ్లు ఆఖరి వన్డేకు దూరమవగా, మరొక ఆటగాడు ఏకంగా టీ20 సిరీస్‌కు కూడా సిద్ధంగా లేడు.**



భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో మూడో, చివరి మ్యాచ్ విశాఖపట్నంలో జరగనుంది. ఈ కీలకమైన మ్యాచ్‌కు ముందు సౌతాఫ్రికా క్రికెట్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయాల కారణంగా ఇద్దరు కీలక ఆటగాళ్లు ఆఖరి వన్డేకు దూరమవగా, మరొక ఆటగాడు ఏకంగా టీ20 సిరీస్‌కు కూడా సిద్ధంగా లేడు. బుధవారం జరిగిన రెండో వన్డేలో బౌలింగ్ చేస్తున్నప్పుడు కుడి హ్యామ్‌స్ట్రింగ్‌లో నొప్పి రావడంతో పేస్ బౌలర్ నాండ్రే బర్గర్ మూడో వన్డేకు దూరం కానున్నాడు.

అదే మ్యాచ్‌లో రన్–చేజ్ సమయంలో బ్యాటింగ్ చేస్తుండగా గాయపడిన బ్యాట్స్‌మన్ టోనీ డి జోర్జి కూడా చివరి వన్డేలో ఆడలేకపోతున్నాడు. వీరికి స్కానింగ్‌లు నిర్వహించిన తర్వాత గాయాల తీవ్రత నిర్ధారణ కావడంతో, వీరిద్దరికీ ప్రత్యామ్నాయంగా ఎవరినీ జట్టులోకి తీసుకోకుండానే దక్షిణాఫ్రికా మిగిలిన ఆటగాళ్లలో నుంచే ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### టీ20 సిరీస్‌కు కూడా ఇద్దరు ఆటగాళ్లు ఔట్

సౌతాఫ్రికా జట్టుకు మరింత బాధాకరమైన విషయం ఏమిటంటే.. గాయపడిన టోనీ డి జోర్జి కేవలం మూడవ వన్డేకు మాత్రమే కాకుండా, డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు కూడా పూర్తిగా దూరమయ్యాడు. అతను వెంటనే స్వదేశానికి తిరిగి పయనం కానున్నాడు. దీంతో పాటు మరొక యువ పేస్ బౌలర్ క్వేనా మఫాకా ఫిట్‌నెస్ అంచనా వేసినంతగా మెరుగుపడలేదు. లెఫ్ట్ హ్యామ్‌స్ట్రింగ్ గాయం నుంచి కోలుకుంటున్న అతను కూడా టీ20 సిరీస్‌కు సిద్ధంగా లేకపోవడంతో, అతన్ని జట్టు నుంచి తప్పించారు. మఫాకా స్థానంలో యువ పేస్ బౌలర్ లుథో సిపామ్లాను టీ20 స్క్వాడ్‌లో చేర్చారు. ఈ గాయాల కారణంగా మూడవ వన్డే కోసం అందుబాటులో ఉన్న సౌతాఫ్రికా స్క్వాడ్‌లో ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, కెప్టెన్ టెంబా బావుమా, వికెట్ కీపర్ క్వింటన్ డి కాక్, మాథ్యూ బ్రీట్జ్‌కే, డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సెన్, కార్బిన్ బోష్, ప్రెనెలాన్ సుబ్రాయన్, ఓట్నీల్ బార్ట్‌మ్యాన్, కేశవ్ మహారాజ్, లుంగీ ఎన్గిడి, రుబిన్ హర్మన్ వంటి ఆటగాళ్లు మాత్రమే మిగిలారు.

# టర్కీలో పవర్ లిఫ్టింగ్ టోర్నీ...

**డెడ్‌లిఫ్ట్‌లో పసిడి మోత మోగించిన ప్రగతి**

**టర్కీలో జరిగిన ఆసియా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నటి ప్రగతి సత్తా**

**డెడ్‌లిఫ్ట్‌లో స్వర్ణం సహా మొత్తం నాలుగు పతకాలు కైవసం**

**49 ఏళ్ల వయసులో అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన**

**క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూనే ఫిట్‌నెస్‌లో యువతకు స్ఫూర్తి**

**ప్రగతి విజయంపై సోషల్ మీడియాలో వెల్లువెత్తిన ప్రశంసలు**




తెలుగు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రగతి, అంతర్జాతీయ క్రీడా వేదికపై సత్తా చాటారు. 49 ఏళ్ల వయసులో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో ఏకంగా నాలుగు పతకాలు సాధించారు. డెడ్‌లిఫ్ట్ విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె విజయంపై సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.

టర్కీలో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్స్ కేటగిరీలో పోటీపడిన ప్రగతి, తన కఠోర శ్రమకు తగ్గ ఫలితాన్ని అందుకున్నారు. డెడ్‌లిఫ్ట్‌లో స్వర్ణం, ఓవరాల్ పవర్‌లిఫ్టింగ్‌లో రజతం, బెంచ్ ప్రెస్, స్క్వాట్ లిఫ్ట్ విభాగాల్లోనూ రజత పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ విజయానందాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

సినీ రంగంలో సహాయ నటిగా రాణిస్తున్న ప్రగతి, కొన్నేళ్లుగా ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ పవర్‌లిఫ్టింగ్‌ను కెరీర్‌గా ఎంచుకున్నారు. 2023 నుంచి పోటీల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అనేక స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. హైదరాబాద్, తెలంగాణ, ఏపీ స్థాయి పోటీల్లోనూ వరుస విజయాలు నమోదు చేశారు. ఈ విజయాలే ఆమెను అంతర్జాతీయ వేదికపై సత్తా చాటేలా చేశాయి. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, ఎంతో మంది మహిళలకు ప్రగతి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

టీమిండియా విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20ల్లో ఒకే క్యాలండర్ ఇయర్‌లో 100 సిక్సర్లు(36 ఇన్నింగ్స్‌లు) బాదిన తొలి ఇండియన్‌గా నిలిచారు. ఇవాళ SMATలో సర్వీసెస్‌తో మ్యాచులో పంజాబ్ తరఫున ఆడిన అభిషేక్ 3 సిక్సర్లు బాది ఈ ఫీట్‌ను అందుకున్నారు. ఓవరాల్‌గా నికోలస్ పూరన్ గతేడాది 170 సిక్సర్లు బాదారు. ఇక ఈ ఏడాది %ు%20ల్లో అభి 1,499 రన్స్ చేయగా వాటిలో 3 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం.

## ఫిఫా ప్రపంచకప్ 2026

# ఫైనల్ డ్రా విడుదల

ఫిఫా ప్రపంచకప్ 2026 (%ఖీ×ఖీూ ఔశీతీశ్రీ‌స జబజూ% 2026) ఫైనల్ డ్రా విడుదలైంది. శుక్రవారం వాషింగ్టన్ డీసీలోని జాన్ ఎఫ్. కెన్నెడీ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కార్యక్రమంలో 48 జట్ల డ్రాను నిర్వాహకులు విడుదల చేశారు. ఈ మెగా ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కు అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. తొలిసారి 48 జట్లు ప్రపంచకప్ కోసం పోటీ పడుతున్నాయి.





తాజా డ్రా ప్రకారం డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా గ్రూప్ జేలో ఉండగా.. అల్జీరియాతో తన తొలి మ్యాచ్ ఆడనుంది. 2026 జూన్ 11వ తేదీన టోర్నీ ప్రారంభంకానున్నది. మొత్తం 104 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. గత చాంపియన్ అర్జెంటీనా తమ టైటిల్‌ను డిఫెండ్ చేసుకునేందుకు ట్రై చేయనున్నది. మేటి ప్లేయర్ లియోనల్ మెస్సీకి చెందిన అర్జెంటీనా తన తొలి మ్యాచ్‌లో అల్జీరియాతో తలపడనున్నది. కేప్ వర్డీ, కురకావో, జోర్డాన్, ఉజ్బకిస్తాన్ దేశాల్లో తమ గ్రూపు ప్రత్యర్థులు ఎవరో తెలుసుకున్నారు. నాలుగు సార్లు చాంపియన్‌షిప్ గెలిచిన జర్మనీతో కురకావో తన ఫస్ట్ మ్యాచ్‌లో పోటీపడనున్నది.

**2026 ఇంగ్లండ్ ఈసారి తన ఫస్ట్ మ్యాచ్‌లో క్రొయేషియాతో ఆడనున్నది**

మెక్సికో సిటీలో ఉన్న అజ్‌టెకా స్టేడియంలో ఫస్ట్ మ్యాచ్ ఆడనున్నారు. గ్రూపు ఏలో జూన్ 11వ తేదీన దక్షిణాఫ్రికాతో ఆ మ్యాచ్ ఉండనున్నది. ఇప్పటికే టోర్నీలో పాల్గొనే 42 జట్లు ఖరారు అయ్యాయి. ఇక ప్లేఆఫ్స్ లో ఉన్న ఆరు బెర్తుల కోసం 22 జట్లు పోటీపడనున్నాయి. వాటి ఫలితాలు మార్చి 31వ తేదీ వరకు తెలుస్తుంది. క్వార్టర్ ఫైనల్స్ నుంచి అన్ని మ్యాచ్‌లను అమెరికాలో నిర్వహించనున్నారు. జూలై 19వ తేదీన న్యూజెర్సీలోని ఈస్ట్ రూథర్‌ఫోర్డ్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. 1966లో వరల్డ్‌కప్ టైటిల్ గెలిచిన ఇంగ్లండ్ ఈసారి తన ఫస్ట్ మ్యాచ్‌లో క్రొయేషియాతో ఆడనున్నది. గ్రూప్ ఎల్‌లో ఘనా, పనామా దేశాలు కూడా ఉన్నాయి. ఈసారి మొత్తం 12 గ్రూపుల్లో జట్లు పోటీపడనున్నాయి. ఒక్కొక్క గ్రూపులో నాలుగేసి జట్లు ఉంటాయి.

# కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నా: పరాగ్




2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ జట్టులో మార్పులు జరిగాయి. IPL–2026లో రాజస్థాన్ రాయల్స్ టీమ్ కెప్టెన్సీ బాధ్యతలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని పరాగ్ తెలిపారు. 'గత సీజన్‌లో 7–8 మ్యాచులకు కెప్టెన్సీ చేశా. 80–85% సరైన నిర్ణయాలే తీసుకున్నా.మినీ ఆక్షన్ తర్వాత కెప్టెన్ ఎవరనేది డిసైడవుతుంది' అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మాజీ కెప్టెన్ సంజూ శాంసన్ CSKకి ట్రేడ్ అవడంతో తర్వాతి కెప్టెన్ ఎవరనే చర్చ జరుగుతోంది. జైస్వాల్ లేదా రియాన్ పరాగ్‌తో పోలిస్తే, జురేల్‌కు నాయకత్వ అనుభవం కొద్దిగా ఉంది. అతను గతంలో 2020 అండర్–19 ప్రపంచకప్‌లో భారత జట్టుకు వైస్–కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఏడాది అతన్ని ఇండియా '%ూ%' వైస్–కెప్టెన్‌గా, సెంట్రల్ జోన్‌కు కెప్టెన్‌గా కూడా నియమించారు.

**ఓపెనర్‌గా దూసుకుపోతున్న యశస్వి జైస్వాల్**

గత సీజన్‌లో సంజూ శాంసన్ గాయపడినప్పుడు పరాగ్ ఎనిమిది మ్యాచ్‌లకు నాయకత్వం వహించినా, కేవలం రెండు మ్యాచ్‌లలోనే విజయం సాధించగలిగాడు. భారత ఓపెనర్‌గా దూసుకుపోతున్న యశస్వి జైస్వాల్ పేరు కూడా కెప్టెన్సీ చర్చలో ఉంది. జైస్వాల్ ఒక స్పెషలిస్ట్ ఓపెనర్ కాబట్టి, 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమం కారణంగా కొన్నిసార్లు బౌలర్ కోసం అతన్ని సబ్‌స్టిట్యూట్ చేయాల్సి వచ్చే అవకాశం ఉంది. అందుకే కెప్టెన్సీ రేసులో అతను జురేల్ కంటే కాస్త వెనుకబడ్డాడు.

# గాయం నుంచి పూర్తిగా కోలుకున్న గిల్



భారత్, సౌతాఫ్రికా మధ్య టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ కీలకమైన సిరీస్‌కు ముందు యంగ్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ గురించి ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. BCCI గిల్ తన రిహాబిలిటేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నట్లు, మూడు ఫార్మాట్లలో ఆడటానికి పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు భారత జట్టు మేనేజ్‌మెంట్‌కు తెలియజేసింది.దీంతో గిల్ టీ20 సిరీస్‌లో ఆడటం ఖాయమైంది. దక్షిణాఫ్రికాతో కోల్‌కతాలో జరిగిన టెస్ట్ మ్యాచ్ రెండో రోజున ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో శుభ్‌మన్ గిల్‌కు మెడకు గాయం అయింది. సైమన్ హార్మర్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో మెడ పట్టుకోవడంతో చికిత్స కోసం అతన్ని ఆసుపత్రిలో కూడా చేర్చాల్సి వచ్చింది. ఈ గాయం కారణంగానే గిల్ దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది.దక్షిణాఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్‌కు తిరిగి రావడానికి, శుభ్‌మన్ గిల్ బెంగళూరులోని %చీజూ%లో ఫిట్‌నెస్ నిరూపించుకునే ప్రోటోకాల్‌ను పూర్తి చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతను రిహాబిలిటేషన్‌తో పాటు స్కిల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్, మ్యాచ్ సిమ్యులేషన్ వంటి అన్ని విభాగాల్లోనూ పూర్తి స్థాయి ప్రాక్టీస్ చేసి, ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు.


తెలుగురాష్ట్రం దినపత్రిక




# ఆహాలో 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్'

సరికొత్త కంటెంట్ తో ఆడియెన్స్ థ్రిల్ చేస్తున్న ఆహా ఓటీటీ మరో ఎగ్జైటింగ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' ను స్ట్రీమింగ్ కు తీసుకొచ్చింది. ఈ సిరీస్ లో మొత్తం 50 ఎపిసోడ్స్ ఉన్నాయి. ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు కొత్త ఎపిసోడ్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ భాషల్లో 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' సిరీస్ అందుబాటులో ఉంది. ఈ వెబ్ సిరీస్‌కు జెస్విని దర్శకత్వం వహించారు. అశ్విన్, శ్రీతు, పదిని కుమార్, గురు, ప్రీతి శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సిరీస్ కు అశ్వతన్ మ్యూజిక్ అందించారు. ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రాత్రి మూడు హత్యలు జరిగితే ఆ కేసును ఇద్దరు పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్స్ ఎలా సాల్వ్ చేశారనేది ఈ సిరీస్ లో ఆసక్తికరంగా తెరకెక్కించారు దర్శకుడు. నగరంలో ఒకే రాత్రి జరిగిన 3 హత్యల కేస్ సాల్వ్ చేసేందుకు రంగంలోకి దిగిన ఏసీపీ అశ్విన్ నేరస్తులను పట్టుకున్నాడా లేదా ఈ కేసుల విచారణ ఎలాంటి మలుపులు తిరిగింది అనేది 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' సిరీస్ లో చూడాలి.

# మహిళగా పుట్టినందుకు గర్వంగా ఉంది..



ఇటీవల ముంబయి వేదికగా జరిగిన 'వీ ది విమెన్ ఆసియా' కార్యక్రమంలో జాన్వీ మాట్లాడుతూ మహిళగా పుట్టడాన్ని గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఇంకా ఆమె ఇలా మాట్లాడారు. 'సమానత్వం అనేది సంభాషణలతో, చర్చలతోనే మొదలవుతుంది. మనం ఈ అంశం గురించి ఇప్పటికైనా ఓపెన్‌గా మాట్లాడితే మన తర్వాత తరానికైనా దీనిపై పూర్తి అవగాహన వస్తుంది. మహిళలు శక్తిమంతులు. వారిని ప్రోత్సహించాలి. నేను మహిళగా పుట్టినందుకు గర్వంగా ఉంది. మనల్ని మనం ప్రశంసించుకుంటూ ముందుకుసాగాలి' అన్నారు. ఈ వీడియోను ప్రియాంక చోప్రా షేర్ చేస్తూ, 'ఇలా మాట్లాడే వారిని కూడా ప్రోత్సహించాలి..' అని పేర్కొన్నారు. గతంలోనూ జాన్వీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలపై మాట్లాడారు. 'ఇండిస్ట్రీలో కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను' అని అన్నారు.

# 30 ఏళ్ల తర్వాత మళ్లీ వెండితెరపై



80వ దశకంలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నందమూరి కళ్యాణ్ చక్రవర్తి మళ్లీ వెండితెరపైకి రాబోతున్నారు. స్వప్న సినిమాస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఛాంపియన్' చిత్రంలో ఆయన ఓ కీలక పాత్ర పోషించనున్నారు. నందమూరి త్రివిక్రమరావు (ఎన్టీఆర్ సోదరుడు) కుమారుడైన కళ్యాణ్ చక్రవర్తి గతంలో 'తలంబ్రాలు', 'ఇంటి దొంగ', 'దొంగ కాపురం', 'మేనమామ', 'అక్షింతలు' వంటి కుటుంబ కథా చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'రౌడీ బాబారు', 'రుద్రరూపం' వంటి యాక్షన్ సినిమాల్లో కూడా నటించారు.

# పాత్రే తప్ప సావిత్రి గారు కనపడేవారు కాదు

## భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా వారి కుమార్తె విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంలో 'సంగమం ఫౌండేషన్' ఛైర్మన్ సంజయ్‌కిషోర్ నిర్వహణలో హైదరాబాద్ లో సావిత్రి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సావిత్రి గారి ఫొటోలతో అందంగా తీర్చిదిద్దిన వేదిక పై జరిగిన ఈ జయంతి ఉత్సవాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ– మహానటికి మరణం లేదని, నవరస అద్భుత నటనా కౌశలంతో ప్రేక్షకులను మైమరపించేవారని అన్నారు. తన నట జీవితంలో ప్రతి చిత్రంలో కూడా కేవలం పాత్ర మాత్రమే కనిపించేదని, సావిత్రి కనిపించేది కాదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ– సినీ రంగానికి సావిత్రి అభినయ నట శాస్త్ర గ్రంథమని, సినీ రంగంలో ఎంతమంది కథానాయికలున్నా మహానటి మాత్రం సావిత్రిగారే అని కొనియాడారు . నటులు, నిర్మాత మురళీమోహన్, తనికెళ్ల భరణి, నన్నపనేని రాజకుమారి, రోజారమణి, శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మహానటి' చిత్ర నిర్మాతలు ప్రియాంక దత్, స్వప్న దత్, రచయిత సంజయ్‌కిషోర్, ప్రచురణ కర్త బొల్లినేని కృష్ణయ్యలను ఘనంగా సత్కరించారు. సావిత్రి గారి 90వ జయంతి సందర్భంగా 90 మంది

# మహానటి సావిత్రి జయంతి



తెలుగువారికి మహానటి అనగానే గుర్తొచ్చే పేరు సావిత్రి. చక్కటి అభినయంతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న ఆమె నిజ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసారు. తెలుగు, తమిళ భాషల్లో 84 చిత్రాల్లో నటించిన ఆమె సింగిల్ టేక్ ఆర్టిస్టుగా పేరు తెచ్చుకున్నారు. నటనతో, మానవత్వంతో ఎందరికో స్ఫూర్తి నింపింది సావిత్రి.

**ప్రేక్షకుల హృదయాల్లో ఆమె స్థానం ఎప్పటికీ చెదరనిది**

ఆమె, కేవలం నటిగా మాత్రమే కాకుండా, దర్శకురాలిగా, నిర్మాతగా కూడా చిత్ర పరిశ్రమకు సేవ చేశారు. ఆమె నటన నేటి తరానికి ఒక పాఠ్యపుస్తకం లాంటిది. దుఃఖాన్ని ప్రదర్శించడంలో ఆమె కనుబొమ్మల కదలిక, పెదవుల వణుకు, చూపులలోని ఆర్ద్రత%ౌ% ఇవన్నీ సహజత్వానికి పరాకాష్టగా నిలిచాయి. సావిత్రి తనదైన ఒక శైలిని సృష్టించారు. ఒక మహిళా నటికి సినీ పరిశ్రమలో అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించిన కీర్తి ఆమెకే దక్కుతుంది. తరాలు మారినా, నటులు వచ్చినా పోయినా, తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ఆమె స్థానం ఎప్పటికీ చెక్కుచెదరనిది. అందుకే ఆమెను నేటికీ 'మహానటి' అని మాత్రమే పిలుస్తారు. ఆమె నటనా వారసత్వం తెలుగు సినిమా ఉన్నంత వరకు వెలుగుతూనే ఉంటుంది.నేడు మహానటి సావిత్రి జయంతి.

# తెలుగు నేర్చుకుంటాను



'గుమ్మడి నర్సయ్య' సినిమా కోసం తాను తెలుగు నేర్చుకుంటానని.. స్వయంగా డబ్బింగ్ చెబుతానని శివరాజ్ కుమార్ అన్నారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితంపై సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ నటిస్తున్నారు. శనివారం చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్వంచలో నిర్వహించారు. కార్యక్రమంలో శివరాజ్ కుమార్ మాట్లాడారు. 'ఈ సినిమా చేస్తున్నందుకు చాలా సంతోషంగా, అలాగే గర్వంగా అనిపిస్తోంది. మంచి మనిషి జీవిత చరిత్రలో నటిస్తున్నాను. 'మన కోసం కాదు.. ఇతరుల కోసం బతకాలని' మా నాన్న ఎప్పుడూ చెప్పేవారు. శుక్రవారం గుమ్మడి నర్సయ్య ఇంటికి వెళ్లి వాళ్ల కుటుంబసభ్యులను కలిశాను. నా సొంత మనుషులను కలిసినట్లు అనిపించింది. నేను తెలుగులో మాట్లాడడం లేదని ఏమీ అనుకోకండి. తెలుగు నేర్చుకుంటాను. ఈ సినిమాకు నేనే స్వయంగా డబ్బింగ్ చెబుతాను. ఈ చిత్రం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంది. ముఖ్యంగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువత దీన్ని కచ్చితంగా వీక్షించాలి' అన్నారు.

# పాల్వంచలో అట్టహాసంగా గుమ్మడి నర్సయ్య బయోపిక్ ప్రారంభోత్సవ వేడుక



పేదల పక్షపాతి, సైకిల్ పై అసెంబ్లీకి వెళ్లిన ఇల్లందు సీపీఐ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత కథను తెరపైకి తీసుకొస్తున్నారు దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే. 'గుమ్మడి నర్సయ్య' అనే టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో కన్నడ హీరో శివ రాజ్ కుమార్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ మీద నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్ 6) పాల్వంచలో గుమ్మడి నర్సయ్య బయోపిక్ షఉటింగ్ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిత్రయూనిట్ తో పాటు సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కవిత సహా పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. మొదటి సన్నివేశానికి గీతా శివరాజ్ కుమార్ క్లాప్ కొట్టగా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని మల్లు స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా వేదికపై దర్శకుడు పరమేశ్వర్ మాట్లాడుతూ.. ”అందరికీ నమస్కారం. ప్రభుత్వం తరఫున వచ్చిన సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, కవితక్క గారికి హృదయపూర్వక పాదాభివందనాలు. మనం బతకడం కోసం రాజకీయాలకు రావొద్దు. మనం నమ్ముకున్న ప్రజలను బతికించడం కోసం రాజకీయాలకు రావాలి. రాజకీయం అంటే ఉద్యోగమో, వ్యాపారమో కాదు.. ఇదొక సామాజిక బాధ్యత అని మళ్ళీ మళ్ళీ గుర్తు చేయడం కోసం మాత్రమే ఈ సినిమా చేశాను. 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ప్రజాసేవ తప్ప పైసా కూడా సంపాదించుకోని గుమ్మడి నర్సయ్య గారి గొప్పతనాన్ని మీరు తెరపైనే చూడాలి. ఒక గొప్ప కథలో ఒక గొప్ప హీరో దొరకడం నా అదృష్టం. డాక్టర్ శివ రాజ్ కుమార్ గారు ఈ సినిమా చేయడానికి ఒప్పుకొని ముందుకు రావడం, నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి గారు ఈ సినిమా నిర్మించడం చాల గొప్ప విషయం. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు” అన్నారు. నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. ”మా సినిమా గుమ్మడి నర్సయ్యగా నటించిన శివరాజ్ కుమార్ ఓ రియల్ హీరో, మనసున్న మనిషి. మీరు గుమ్మడి నర్సయ్య రోల్ పోషిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఉద్యమగడ్డ అయిన పాల్వంచ నుంచి ఈ సినిమా షఉటింగ్ మొదలుపెట్టాం. ఈ సినిమా రిలీజ్ తర్వాత రాజకీయాల్లో ఖచ్చితంగా మార్పు వస్తుందని భావిస్తున్నా” అన్నారు. హీరో శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. ”ఒక మంచి మనిషి రోల్ లో నటిస్తున్నందుకు ఈ రోజు నాకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన పరమేశ్వర్ గారికి, ఎన్. సురేష్ రెడ్డి గారికి థాంక్స్. మా నాన్న గారు కూడా గుమ్మడి నర్సయ్య లాగే ప్రజాసేవ చేసిన మనిషి. మన కోసం కాదు.. ఇతరుల కోసం బతకాలని' మా నాన్న ఎప్పుడూ చెప్పేవారు. రీసెంట్ గా గుమ్మడి నర్సయ్య గారి ఇంటికి వెళ్తే మళ్ళీ మా నాన్న గారి దగ్గరకు వచ్చినట్లు అనిపించింది. ఈ సినిమాలో గుమ్మడి నర్సయ్యగా నటించడం నిజంగా నా అదృష్టం. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకుంటా.. నేఎ స్వయంగా డబ్బింగ్ చెబుతా. మీ అందరి ఆశీర్వాదం మాపై ఉంటుందని ఆశిస్తున్నా. ఈ సినిమా అందరు రాజకీయ నాయకులకు ఇన్స్పిరేషనల్ సినిమా అవుతుంది” అన్నారు. గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. ”ఈ వ్యవస్థలో మార్పు రావాలి, మనందరిలో మార్పు రావాలి.. ఒకరిని ఒకరు మోసం చేసుకునే పద్ధతులు మారాలి.. ఇదే నేను కోరుకునేది. నేనేం గొప్ప నాయకుడిని కాదు, అందరిలా సామాన్యుడిని మాత్రమే. నన్ను గొప్పగా కాకుండా నా భావాలను మాత్రమే ఈ సినిమాలో చూపించాలని, చూపిస్తారని ఆశిస్తున్నా. నా బాల్యం నుంచి మొదలు ఇప్పటిదాకా నా గురించి తెలుసుకొని పరమేశ్వర్ గారు ఈ సినిమా రూపొందించారు. శివరాజ్ కుమార్ గారు నా రోల్ చేయడం సంతోషకరం. ఈ సినిమా రిలీజ్ తర్వాత వ్యవస్థలో, ప్రజల్లో మార్పు రావాలని కోరుకుంటున్నా” అన్నారు. కాగా.. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్, ఇతర అప్ డేట్స్ సినిమాపై ఆసక్తి పెంచేశాయి. గుమ్మడి నర్సయ్యగా శివ రాజ్ కుమార్ లుక్ ఆకట్టుకుంది. దీంతో యావత్ తెలుగు ప్రేక్షకుల్లో ఈ సినిమాపై క్యూరియాసిటీ పెరిగింది.

# వరలక్ష్మీ కొత్త సినిమా 'పోలీస్ కంప్లైంట్'



నవీన్ చంద్ర, వరలక్ష్మీ శరత్ కుమార్ జంటగా నటిస్తున్న సినిమా 'పోలీస్ కంప్లైంట్'. మేగోటి సంజీవ్ కుమార్ దర్శకత్వంలో బాలకృష్ణ మహరాణా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది. అదే సమయంలో ఆ పాత్ర ద్వారా వినోదాన్నీ పంచుతుంది. కృష్ణ గారిపై చిత్రీకరించిన ప్రత్యేక గీతం సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది' అని నిర్మాత అన్నారు. ఇందులో కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా కథ గురించి సంజీవ్ మేగోటి చెబుతూ, 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌పై ఈ సినిమా తీశాం. మనం చేసే ప్రతి చర్య తిరిగి మనకే ఫలితంగా వస్తుందన్న భావనను హారర్ థ్రిల్లర్‌గా కొత్త కోణంలో చూపించనున్నాం. సినిమా అవుట్ ఫుట్ బాగా వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి కాగానే విడుదలకు సన్నాహాలు చేస్తాం' అని తెలిపారు. ఈ చిత్రానికి ఆరోహణ సుధీంద్ర, సుధాకర్ మారియో, సంజీవ్ మేగోటి సంగీతం అందిస్తున్నారు.

# "అన్నగారు వస్తారు" ట్రైలర్ రిలీజ్




స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు పవర్ ఫుల్ డైరెక్టర్ హరీశ్ శంకర్ సోషల్ మీడియా ద్వారా "అన్నగారు వస్తారు" సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రైలర్ కంప్లీట్ ఎంగేజింగ్ గా ఉందని, థియేటర్స్ లో సినిమా చూడాలనే క్యూరియాసిటీ క్రియేట్ చేసిందని హరీశ్ శంకర్ అప్రిషియేట్ చేస్తూ.."అన్నగారు వస్తారు" సినిమా టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. "అన్నగారు వస్తారు" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే %-% ' మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న సరదా అయిన పోలీస్ ఆఫీసర్ కార్తి. ఆయనకు బాల్యం నుంచే సినిమాతో అనుబంధం ఏర్పడుతుంది. పోలీస్ డిపార్ట్ మెంట్ పట్ల ప్రజల్లో మర్యాద పెరగాలని సఫారీతో యూనిఫామ్ కుట్టించుకుంటాడు. హీరోయిన్ ను కలిసినప్పుడు జాలీ టు మీట్ యూ అని రొమాంటిక్ గా పలకరిస్తాడు. మరోవైపు చేతివాటం చూపిస్తుంటాడు. అయితే సమాజానికి ఒక రియల్ హీరో అవసరమైనప్పుడు అన్నగారిలా అరంగేట్రం చేస్తాడు. పోలీస్ ఆఫీసర్ కార్తి, అన్నగారులా ఎలా వచ్చారు. సొసైటీ కోసం ఏం చేశారు అనేది ట్రైలర్ లో ఆసక్తి కలిగించింది. కార్తి స్క్రీన్ ప్రెజెన్స్, కామెడీ, యాక్షన్, రొమాన్స్ ట్రైలర్ లో ఆకట్టుకుంది. ఈ కమర్షియల్ హంగులకు తోడు అన్నగారి గెటప్ అదనపు ఆకర్షణగా నిలిచింది. థియేటర్ లో ఎంజాయ్ చేయాల్సిన కంప్లీట్ ఎంటర్ టైనర్ గా "అన్నగారు వస్తారు" మూవీ ఉండబోతున్నట్లు ట్రైలర్ తో తెలుస్తోంది.

నటీనటులు – కార్తి, కృతి శెట్టి, సత్యరాజ్, మధుర్ మిట్టల్, ఆనంద రాజ్, రాజ్ కిరణ్, శిల్పా మంజునాథ్, కరుణాకరణ్, తదితరులు

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339